# Virtual Summit between Prime Minister NarendraModi and Prime Minister Scott Morrison of Australia on 4th June 2020

June 03, 2020

---

# ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరియు ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి స్కాట్ మోరిసన్ మధ్య 2020 జూన్ 4న వర్చువల్ సదస్సు

జూన్ 03, 2020

1. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి శ్రీ స్కాట్ మోరిసన్‌తో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2020 జూన్ 4న భారత్-ఆస్ట్రేలియా వర్చువల్ సదస్సును నిర్వహించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి స్కాట్ మోరిసన్ భారత పర్యటనకు సంబంధించిన తేదీలు ఖరారైనప్పటికీ, పర్యటన సాధ్యపడలేదు. దీంతో "వర్చువల్ సదస్సు" నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి. ప్రధాన మంత్రి మోదీ ఒక "ద్వైపాక్షిక వర్చువల్ సదస్సు"ను నిర్వహించడం ఇదే ప్రథమం. ఆస్ట్రేలియాతో సంబంధాలు బలపడుతుండటాన్ని మరియు మరింత వృద్ధి చెందే దిశగా సాగుతుండటాన్ని ఇది సూచిస్తోంది.

2. ఇప్పటికే ఇరు దేశాల ప్రధాన మంత్రులు 2020 ఏప్రిల్ 6న టెలిఫోన్ సంభాషణ జరిపారు. ఇందులో ప్రస్తుత కోవిడ్-19 పరిస్థితుల గురించి చర్చించారు. ఇరు దేశాల్లో చిక్కుబడిపోయిన పౌరులకు అందించాల్సిన తోడ్పాటు తదితర అంశాలు చర్చించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు బలపడేందుకు భారతీయ డయాస్పోరా కీలక పాత్ర పోషిస్తోంది. ఆస్ట్రేలియా సమాజంలో చురుకైన పాత్ర పోషిస్తున్న భారతీయ విద్యార్థులతో పాటు భారతీయులను సముచితంగా గౌరవిస్తున్న విషయాన్ని టెలిఫోన్ సంభాషణ సందర్భంగా ప్రధాని స్కాట్ మోరిసన్ ప్రస్తావించారు.

3. భారత్ మరియు ఆస్ట్రేలియా మధ్య ఆత్మీయ మరియు స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయి. ఇవి స్థిరంగా మరియు క్రమంగా వృద్ధి చెందుతున్నాయి.

4. 2014 సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియా ప్రధాని టోనీ అబాట్ భారత్‌లో పర్యటించడం, ఆ తర్వాత 2014 నవంబర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ఆస్ట్రేలియాలో పర్యటించడం తదితర పరిణామాలతో 2014లో ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత పటిష్టంగా మారింది. ప్రధాని మోదీ ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా 2014 నవంబర్‌లో ఆస్ట్రేలియా మరియు భారత్ రక్షణ రంగంలో సహకారానికి సంబంధించిన ముసాయిదాపై సంతకాలు చేశాయి. ఇది ఇరు దేశాల మధ్య విదేశీ, రక్షణ మరియు భద్రత విధానాలపై పరస్పర సహకారానికి మరింత గట్టి పునాది వేసింది. అప్పట్నుంచీ సంస్థాగత స్థాయిలో తరచూ సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయి.

5. అత్యున్నత స్థాయి సమాలోచనలు కూడా కొనసాగాయి. 2017 ఏప్రిల్‌లో ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ భారత్‌లో పర్యటించారు; ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్ వ్యవస్థాపక సదస్సులో పాల్గొనేందుకు 2018 మార్చిలో ఆస్ట్రేలియా గవర్నర్ జనరల్ భారత్‌లో పర్యటించారు మరియు రాష్ట్రపతిగారు 2018 నవంబర్‌లో ఆస్ట్రేలియాలో చరిత్రాత్మక పర్యటన జరిపారు. గడిచిన ఏడాదిన్నర కాలంలో ప్రధాని మోదీ మరియు ప్రధాని పీఎం మోరిసన్ నాలుగు సార్లు భేటీ అయ్యారు. సింగపూర్‌లో ఈఏఎస్ సందర్భంగా (2018 నవంబర్ 14), ఒసాకాలో జీ20 సదస్సు సందర్భంగా (2019 జూన్ 29), బియారిట్జ్‌లో జీ7 సదస్సు సందర్భంగా (2019 ఆగస్టు 25), బ్యాంకాక్‌లో ఈఏఎస్ సందర్భంగా (2019 నవంబర్ 04) కలిశారు.

6. ఆర్థిక భాగస్వామ్యం వృద్ధి చెందుతోంది. 2018-19లో రెండు దేశాల మధ్య వాణిజ్యం సుమారు 21 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్‌లో ఆస్ట్రేలియా సంచిత పెట్టుబడులు సుమారు 10.74 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఆస్ట్రేలియాలో భారత్ సంచిత పెట్టుబడులు దాదాపు 10.45 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉన్నాయి. భారత్‌కు చెందిన జాతీయ పెట్టుబడి మరియు మౌలిక సదుపాయాల ఫండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన సూపర్ పెన్షన్ ఫండ్ 1 బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసింది. పెట్టుబడులు మరియు వాణిజ్యాన్ని మరింతగా పెంచుకోవడంపై ఇరు దేశాలు దృష్టి సారిస్తున్నాయి.

7. ప్రజాస్వామ్య దేశాలుగా, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై

పరస్పర అభిప్రాయాల గురించి భారత్ మరియు ఆస్ట్రేలియా అవగాహన ఏర్పర్చుకున్నాయి. ఇండో-పసిఫిక్ అభ్యున్నతికి అవలంబించాల్సిన స్వేచ్ఛాయుత, నిష్కపట, సమ్మిళిత విధానాల గురించి పరస్పర సహకార ధోరణులు పాటిస్తున్నాయి.

8. భారత్‌కు సంబంధించి ఐఎస్ఏ, సీడీఆర్ఐ మరియు ఇండో పసిఫిక్ ఓషియన్స్ ఇనిషియేటివ్ (ఐపీవోఐ) వంటి అంతర్జాతీయ అంశాల్లో ఆస్ట్రేలియా మద్దతునిస్తోంది. విస్తరించిన ఐక్య రాజ్య సమితి భద్రతా మండలిలో (యూఎన్ఎస్సీ) భారత సభ్యత్వానికి ఆస్ట్రేలియా మద్దతునిస్తోంది. ఇటీవలి కాలంలో ఆస్ట్రేలియా గ్రూప్‌లోనూ మరియు వాసెనార్ అరేంజ్‌మెంట్‌లో మన సభ్యత్వానికి ఆస్ట్రేలియా మద్దతు పలికింది. ఎన్ఎస్జీలో భారత సభ్యత్వానికి అనుకూలంగా ఉంది.

9. భారత్ మరియు ఆస్ట్రేలియా మధ్య సంబంధాలు బలపడుతున్న నేపథ్యంలో ఈ సంబంధాలకు సంబంధించిన విస్తృత ముసాయిదాను సమీక్షించేందుకు, అలాగే కోవిడ్-19 మహమ్మారిపై పోరులో తాము అనుసరిస్తున్న విధానాల గురించి చర్చించుకునేందుకు ఇరువురు నేతలకు ఈ వర్చువల్ సదస్సు ఒక చక్కని అవకాశం కాగలదు.

**న్యూఢిల్లీ**
**జూన్ 03, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.